క్లుప్తంగా

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



డిచ్‌పల్లి: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీవో నాగరాజు సూచించారు. డిచ్‌పల్లి మండలం నడిపల్లి పంచాయతీని శనివారం ఆయన సందర్శించారు. పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున గ్రామాల్లో చెత్త పేరుకుపోకుండా చూడాలని, ఎప్పటికప్పుడు కూలీలతో తొలగింపజేయాలన్నారు. వర్షపు నీళ్లు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు ఉన్నారు. బిల్‌కలెక్టర్లు సంతోష్, రాము డిచ్‌పల్లిలో నిల్వ ఉన్న నీళ్లల్లో ఆయిల్ బాల్స్ వేశారు.

బీఎస్పీ మహిళ కమిటీ ఎన్నిక



నిజామాబాద్ నాగారం: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో బీఎస్పీ మహిళ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహిళ కన్వీనర్‌గా ఎం. సునీత, జాయింట్ కన్వీనర్‌గా వడ్ల సుధ, రాజ్యలక్ష్మీలను నియమించారు.

కమ్యూనిటీ భవనాలకు నిధులు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని వివిధ సంఘాల కమ్యూనిటీ భవనాలు, అంగన్ వాడి కేంద్రాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా తెలిపారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో దొడ్డి కొమురయ్య కాలనీలోని ఎస్సీ సంఘం, 80 క్వాటర్స్‌లోని ఎస్సీ సంఘం, అంగన్‌వాడీ కేంద్రానికి రూ.7.20 లక్షల చొప్పున నిధుల మంజూరు పత్రాలను కుల సంఘ నేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండు శేఖర్, పవార్ పండరీ, బాబ్యూ, సంజీవ్, భీమ్ రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేసిన సీఎం



సుభాష్‌నగర్: రాష్ట్రంలోని దళితులను సీఎం కేసీఆర్ కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుని మోసం చేస్తున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివప్రసాద్ విమర్శించారు. శనివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తానని కేసీఆర్ మోసాలకు శ్రీకారం చుట్టాడని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్లు తదితర హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు కుమార్, సందీప్, కిషన్, బాలకృష్ణ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహర్రం పండుగ



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్, కులాస్‌పూర్, నర్సింగ్‌పల్లి, ముదక్‌పల్లి, మంచిప్ప, తదితర గ్రామాల్లో శనివారం మొహర్రం పండుగను ఘనంగా నిర్వహించారు. కులమతాలకతీతంగా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. అగ్నిగుండాలు ఏర్పాటు చేసి పీరీలను ఊరేగించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మోపాల్ (నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని కులాస్‌పూర్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు శనివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేవలం మతాన్ని అడ్డు పెట్టుకుని రాజకీయం చేస్తోందని విమర్శించారు. యువకులు స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరికెల రాజారెడ్డి, నరేష్ కుమార్, యువకులు రాజేష్, నవీన్ యాదవ్, రంజిత్, నిశాంత్, ప్రదీప్, సాయి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

నష్టం అంచనాలు తయారు చేయండి



పడకల్ చెరువు వద్ద దెబ్బతిన్న అలుగును పరిశీలిస్తున్న ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



జక్రాన్‌పల్లిలో ఓపెన్‌టాప్ జీపులో వెళ్తూ పంటలను పరిశీలిస్తూ..

- అధికారులకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాలు
- తెగిన రోడ్లు, చెరువులు, కల్వర్టుల పరిశీలన
- రామడుగు ప్రాజెక్టులో గంగమ్మకు పూజలు
- మూడు మండలాల్లో సుడిగాలి పర్యటన



రామగుడు ప్రాజెక్టు వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి (నిజామాబాద్ రూరల్): భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అంచనాలు తయారు చేసి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని సూచించారు. అదే విధంగా పంట నష్టం అంచనాలు తయారు చేయాలని వ్యవయశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, ధర్పల్లి మండలాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, తూములు, కల్వర్టులు, కొట్టుకుపోయిన, కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి కొచ్చెరువు తూమువద్ద గండి పడటంతో లీకేజీని అరికట్టాలని అక్కడి నుంచే ఫోన్లో మాట్లాడి ఇరిగేషన్ ఈఈని ఆదేశించారు. తెగిన కొరట్‌పల్లి తండా రోడ్డును పునః నిర్మించాలన్నారు. జక్రాన్‌పల్లి మండలంలో దెబ్బతిన్న పడకల్ చెరువును పరిశీలించారు. తొర్లికొండ, కేశపల్లి, కొలిప్యాక్ రోడ్లను పరిశీలించి మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ధర్పల్లి మండలం రామడుగు ప్రాజెక్టు వద్ద గంగమ్మకు, కట్టమైసమ్మ తల్లికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముందు చూపుతో మిషన్ కాకతీయ ద్వారా కోట్లు ఖర్చు చేసి అనేక చెరువులను పునరుద్ధరించాలని పేర్కొన్నారు. ఆయన వెంట ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, జక్రాన్‌పల్లి, ధర్పల్లి ఎంపీపీలు కుంచాల విమలరాజు, సారిక హన్మంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్ రెడ్డి, దీకొండ శ్రీనివాస్, మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వంతెల నిర్మాణాలకు నిధుల మంజూరు

ఇందల్వాయి: నియోజకవర్గంలో ఇకపై లో లెవెల్ వంతెనలతో ఇబ్బందులు ఉండవని, అన్ని వంతెనలను హై లెవెల్ వంతెనలుగా మార్చేందుకు నిధులు మంజూరైనట్లు ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. గన్నారం గ్రామంలో వర్ష ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలించారు. గన్నారం చిన్నవాగుపై వంతెన నిర్మాణానికి రూ.1.70 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఆయన వెంట ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, వైస్ ఎంపీపీ అంజయ్య ఉన్నారు.

నష్ట పరిహారం ఇవ్వాలి



పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే యెండల



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి

సిరికొండ: వర్షాల కారణంగా పంటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి తూంపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు.

ఖలీల్‌వాడి: వరదల కారణంగా సర్వం కోల్పోయిన వారిని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర విపత్తు సహాయ నిధి కింద జిల్లాకు నిధులు మంజూరు చేయించాలని ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు సూచించారు. ఎకరాకు పంట నష్టం కింద రూ. 25 వేలు, నీట మునిగిన ప్రాంతాల్లోని ప్రజలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయంతో పాటు సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పెద్ది వెంకట్ రాములు, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

2న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

నిజామాబాద్ నాగారం: అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2న నాగారంలోని రాజారాం స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రత్నాకర్ నరాల ,రాజా గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో 100 మీటర్లు ,400 మీటర్లు, స్త్రీ, పురుషుల విభాగంలో అండర్ 14, 16, 18, 20 విభాగాల్లో జావిలింగ్ త్రో నిర్వహిస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఆగస్టు 7న హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఎంపికకు పంపుతామని వెల్లడించారు. ఇతర వివరాలకు 9989040776 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

శాంతి భద్రతలకు సహకరించండి



ఖలీల్‌వాడి: శాంతి భద్రతలకు సహకరించాలని నగరంలోని సౌత్ సీఐ వెంకట నారాయణ, ఆరవ టౌన్ ఎస్సై రవీందర్ సారంగాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు సూచించారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన వారిని గ్రామ కమిటీ సభ్యులు హరిచంద్, వెంకటి, మారుతి, కిషన్, అంజి సన్మానించారు.

మణిపూర్ ఘటనకు బాధ్యులెవరు?



మాట్లాడుతున్న మొహమ్మద్ అబాస్

నిజామాబాద్ నాగారం: మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మారణకాండ కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లోనే జరిగిందని వాస్తవాలు బయట పడ్డాయని ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకులు మొహమ్మద్ అబాస్ పేర్కొన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో మల్లు స్వరాజ్యం ట్రస్ట్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మణిపూర్ ఘటనపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకులు మొహమ్మద్ అబాస్ మాట్లాడుతూ రెండు నెలలుగా సంఘటనలు జరుగుతున్నా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అక్కడి పోలీసు శాఖ శాంతి భద్రతల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. న్యాయవాది గొర్రెపాటి మాధవ రావు మాట్లాడుతూ మణిపూర్‌లో రగులుతున్న అగ్నిజ్వాలలను చల్లర్చాలన్నారు. కార్యక్రమంలో మల్లు స్వరాజ్యం ట్రస్ట్ జిల్లా కార్యదర్శి కె. రామ్మోహన్ రావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు నర్రా రామారావు, శంతన్, పెన్షనర్స్ నాయకురాలు నిర్మల, మదన్‌మోహన్, నూర్జహాన్, రమేష్ బాబు, కొయేడి నర్సింహులు, ఆనంద్, సిర్పలింగం తదితరులు పాల్గొన్నారు.

సినారెకు నివాళి



నిజామాబాద్ సిటీ: మహాకవి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం స్థానిక వినాయక్‌నగర్ లో నిర్వహించిన సభకు ప్రత్యేక అతిథులుగా హాజరైన నరసింగ్‌రావు, ప్రకాష్, శ్రీనివాస్‌రెడ్డిలు ప్రముఖకవి, అష్టావధాని, వ్యాకరణ పండితుడు డాక్టర్ గణపతి అశోక్‌శర్మకు సినారె స్మారక విశిష్ట పురస్కారాన్ని అందజేశారు. సినారె రచించిన పాటల పల్లవులను గాయకుడు అయాచితం నాగరాజశర్మ ఆలపించారు. పురస్కార వేడుకల్లో కవి, సభా సమ్రాట్ వీపీ చందన్‌రావు, మేడిచర్ల శ్రీనాథ్, రాజ్‌కుమార్ సుబేదార్, ఇప్పకాయల సుదర్శన్, సమత, పుష్పలత, జ్యోతిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ మెజీషియన్ రంగనాథ్ చేసిన ఇంద్రజాల ప్రదర్శన అందరిని అకట్టుకుంది.

నిజామాబాద్‌సిటీ: తెలంగాణ రచయిత వేదిక (తెరవే) సంఘం ఆధ్వర్యంలో సి.నారాయణరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెరవే జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్, ప్రధాన కార్యదర్శి వేముల శేఖర్‌లు తెరవే కార్యాలయంలో సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



ధర్పల్లిలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు



డిచ్‌పల్లిలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): గ్రామ పంచాయతీయ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే తదితర డిమాండ్లతో 24 రోజులుగా సమ్మె చేస్తున్నా స్పందన లేదని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. శనివారం మోపాల్‌లో చేపడుతున్న కార్మికుల సమ్మెకు ఆమె మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు, ఉద్యోగులు ధర్మానంద్, శ్రీనివాస్, ప్రదీప్, మహిపాల్, లక్ష్మీ, రాజమణి, సాయమ్మ, పోచవ్వ, గంగవ్వ, పోశెట్టి, లక్ష్మీ, సావిత్రి, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 60ని అమలు చేసి కార్మికులను పర్మనెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ నాయకులు సాయా రెడ్డి కార్మికులు ఆశన్న, విలాస్, సంతోష్, రఘు, సాయిలు, సాయవ్వ, భోజన డిమాండ్ చేశారు. కార్మికులకు మద్దతుగా వారు సమ్మెలో పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని శనివారం పంచాయతీ కార్మికులు డిచ్‌పల్లిలో ప్రధాన రహదారిపై అస్సై దులా, బతుకమ్మ ఆటలు ఆడుతూ నిరసన తెలిపారు. ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ నాయకులు మురళి, జేపీ గంగాధర్, కార్మికులు ముత్తన్న, గంగాధర్, శ్యాంసన్, సంతోష్, భూమయ్య, రవి, రాజేందర్, పోసాని పాల్గొన్నారు.

నీట మునిగిన వైకుంఠధామం



డిచ్‌పల్లిలో నీట మునిగిన వైకుంఠధామం

డిచ్‌పల్లి: భారీ వర్షాలకు డిచ్‌పల్లిలోని వైకుంఠ ధామం నీట మునిగింది. పక్కనే ఉన్న చెరువులోకి నీళ్లు భారీగా చేరడంతో వైకుంఠధామం చుట్టూ నీళ్లు చేరాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వైకుంఠధామం చుట్టూ ప్రహరీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

● జర దేఖో!



నగరంలోని ప్రగతినగర్‌లో వర్షాలకు రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది. గత ఏడాది కూడా ఇక్కడ రోడ్డు కుంగి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడినా అధికారులు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదు. -సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

గ్రామదేవతలే సంస్కృతికి ఆధారం



మాట్లాడుతున్న విశ్రాంత అధ్యాపకుడు లక్ష్మీపతి

నిజామాబాద్ సిటీ: భారతీయ సంస్కృతికి ఆధారం గ్రామ దేవతలేనని, ఆ గ్రామ దేవతలే గ్రామాలను, దేశాన్ని రక్షిస్తున్నాయని విశ్రాంత అధ్యాపకుడు డాక్టర్ గంగల్ లక్ష్మీపతి వ్యాఖ్యానించారు. శనివారం ఇందూరు ఇతిహాస సంకలన సమితి ఆధ్వర్యంలో స్థానిక హరిచరన్ మార్వాడీ విద్యాలయంలో «గ్రామ దేవతలు – ఆరాధనా సంస్కృతి» అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనిషి తాను చేసే ప్రతి పనిలో భగవంతుని దర్శించడమే సంస్కృతి అని పేర్కొన్నారు. శ్రీ రాముడు, పాండవులు సైతం అయోధ్య గ్రామ దేవతను, రాజ్యలక్ష్మీ దేవతను ఆరాధించినట్లు ఇతిహాసాలు చెబుతున్నాయని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 145 రూపాల్లో గ్రామ దేవతల్ని ఆరాధిస్తున్నారని వెల్లడించారు. ఇతిహాస సంకలన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్ మాట్లాడుతూ చరిత్ర అధ్యయనం కోసమే ఇతిహాస సంకలన సమితి అంకితమైన సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో భోగరాజు వేణుగోపాల్, ఆకాశవాణి అధికారి మోహన్ దాస్, బొడ్డు సురేందర్, డా వారె దస్తగిరి, బలగం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే చేయించి కబ్జాలను తొలగిస్తాం



వాగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

సిరికొండ: వరద కాలువను సర్వే చేయించి కబ్జాలను తొలగిస్తామని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. గడ్కోల్‌లో కప్పలవాగు, వాగుపై శిథిలావస్థకు చేరిన వంతెన, దెబ్బతిన్న పొలాలు, సిరికొండలో ఎస్సీ హాస్టల్, శ్మశాన వాటిక, దొండ్ల వాగు వంతెనను, ఎల్లమ్మ చెరువు అలుగు నీరు పారే కల్వర్టును ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన వంతెనల నిర్మాణాలకు త్వరలో టెండర్లు పిలుస్తామని తెలిపారు. వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

రోడ్ల పరిస్థితిని చూడండి



కమిషనర్‌ను కలిసిన ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మంద మకరంద్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నగరంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రోడ్లు, డ్రెయినేజీలు అధ్వానంగా ఉన్నాయని వివరించారు. నగరంలోని అన్ని ప్రాంతాలను పర్యటించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్‌కు హామి ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. నాయకులు, కార్పొరేటర్లు పంచ రెడ్డి ప్రవళిక, మెట్టు విజయ్, మాస్టర్ శంకర్, పంచారెడ్డి లింగం, వినోద్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి ,బూర్గుల వినోద్, ఇల్లెందుల ప్రభాకర్, నాగొల్ల లక్ష్మీనారాయణ, కొడప్ప భరత్ భూషణ్, సంజయ్ పురోహిత్, బద్దంకిషన్, భట్టికారి ఆనంద్, మట్టం పవన్, అంత రెడ్డి హరీష్ రెడ్డి తదితరులున్నారు.

వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ



బాధితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గూపన్‌పల్లిలో పూలాంగ్ వాగు పొంగి నిరాశ్రయులైన 60 కుటుంబాలకు రెడ్ క్రాస్ సభ్యులు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. బాధితులను రెవిన్యూ అధికారులు ఇంపీరియల్ గార్డెన్‌లో పునరావాం కల్పించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ నిరాశ్రయులైన కుటుంబాలకు మున్ముందు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని, అదే విధంగా జిల్లాలోని వర్ష బాధితులకు మండల కమిటీల ద్వారా ఇళ్లు దెబ్బతిన్న వారికి టార్పాలిన్లు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ అనిల్ కుమార్, గూపన్‌పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి అరుణ్ బాబు, ఈసీ సభ్యుడు వెంకట కృష్ణ, రూరల్ చైర్మన్ నర్సింహం, వైస్ చైర్మన్ నాగభూషణం, పీఆర్ఓ బొడ్డుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	77,700
22 క్యారెట్స్	56,332	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	700

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	110	140	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	10	20	ఆలుగడ్డ	18	30
బీర్నిసుకాయ	60	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్రో (తెలుగు) - 10.30, 1.30, 4.30 7.20, 10.20
స్క్రీన్-2	రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహానీ (హిందీ) -1.10, 4.25, 10.40; స్లమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు) - 10.40; బేబి-2023 (తెలుగు) -7.35
స్క్రీన్-3	బేబి-2023 (తెలుగు) - 1.20; ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) - 4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు)-11.00,1.55,4.50 7.45,10.40
స్క్రీన్-2	బ్రో(తెలుగు)-10.00 12.55 3.50 6.45 9.40
స్క్రీన్-3	రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహానీ (హిందీ)-9.25, 1.00,7.15,10.50; బార్బీ(ఇంగ్లీష్)-4.35
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.10 6.30; ఓపెన్ హైమర్(ఇంగ్లీష్)-2.40 10.00
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	స్లమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి